01ATP27F_01ATP27F.qxd 27-08-2024 PM 11:22 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 28 ఆగష్టు 2024 | పేజీలు : 04

# తాడిపత్రిలో రసవత్తరంగా ఇసుక రాజకీయం



వీడియో ద్వారా మాట్లాడుతున్న జేసిప్రభాకర్‌రెడ్డి

- వర్షంలోనే తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి నిరసన
- ఇసుక అక్రమ రవాణాను మానుకోవాలని టిడిపి వర్గీయులకు టిడిపి నేత జెసి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరిక
- ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్లు, ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- టిడిపి వర్గీయులు కావడంతో ఇక్కట్లలో పోలీసు అధికారులు



వర్షంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి

**అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా తాడిపత్రిలో తాజాగా ఇసుక రాజకీయం వేడెక్కింది. తాడిపత్రి సమీపంలో ఉన్న పెన్నా నది నుంచి ఇసుక తరలింపు విషయంలో తెలుగుదేశం పార్టీలోనే అగ్గిరాసుకుంటోంది. పెన్నానది నుంచి గతంలో వైసీపీ వారు వివిధ రూపాల్లో తరలించి డబ్బు పోగు చేసుకున్నారు. ఇప్పుడు టిడిపి వారు కూడా ఇసుకను తరలించి ఏదో రూపంలో డబ్బు చేసుకునేందుకు సన్నాహాలు మొదలు పెట్టారు. ఇసుక తరలింపుపై గత కొద్ది వారాలుగా తాడిపత్రి టిడిపిలో అగ్గిరాసుకుంటోంది. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి ఇటీవల ఇసుక అక్రమ రవాణాను మానుకోవాలని అక్రమ రవాణా చేస్తే తగిన చర్యలు తప్పవని టిడిపి మద్దతు దారులకు ఒక వీడియో సందేశం ద్వారా హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. జేసి ప్రభాకర్‌రెడ్డికి గుండెపోటు రావడంతో స్టంట్లు వేయించుకుని హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటూ వీడియో ద్వారా గతంలో హెచ్చరిక చేశారు. మళ్లీ మంగళవారం మరో వీడియో ద్వారా ఇసుక అక్రమ దారుల పేర్లు ప్రస్తావించకుండా 25 మంది తమ మద్దతు దారులు ఇసుక రవాణా చేస్తున్నారని వారు మానుకోకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని, టిప్పర్లు, ట్రాక్టర్ల యజమానులు కూడా తమ పద్దతులు మానుకోవాలని ఘాటుగా హెచ్చరికలు జారీ చేశారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి తాజాగా విడుదల చేసిన వీడియో సందేశం ఇసుక రవాణా దారుల గురించి తాడిపత్రి ప్రాంత రాజకీయం గురించి చర్చనీయాంశంగా మారింది. పెన్నానది నుంచి ఇసుకను అక్రమంగా తోలుతున్న ఆ 25 మంది టిడిపి మద్దతు దారులు ఎవరు..? జెసి ప్రభాకర్‌రెడ్డి వీడియో సందేశం ద్వారా హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఇసుకను తరలిస్తున్నది ఎవరన్నది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా.. తాడిపత్రి టిడిపి నాయకులు కాకర్ల రంగనాథ్, వీరాపురం చింతా భాస్కర్‌రెడ్డి మద్దతుదారులు పెన్నానది నుంచి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా సోమవారం రాత్రి ఇసుకను తరలిస్తుండగా తాడిపత్రి రూరల్ పోలీసులు అడ్డుకుని టిప్పర్లను తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉంచినట్లు తెలిసింది. తాడిపత్రిలో ఒక వర్గం టిడిపి నాయకులు బహిరంగంగా ఫిర్యాదు చేయడంతోనే ఆ ఇసుక టిప్పర్లు, ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకుని రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉంచినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఇసుక అక్రమ రవాణా దారుల గురించి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఘాటుగా వీడియో ద్వారా పేర్లు ప్రస్తావించకుండా మాట్లాడిన వీడియో సందేశం వాట్సాప్ గ్రూపుల్లో ప్రత్యక్షమైంది. ఈ విధంగా జేసి ప్రభాకర్‌రెడ్డి ఇసుక అక్రమ రవాణా దారులపై మాట్లాడిన వీడియో సందేశం ఒక వైపు చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి, తాడిపత్రి రూరల్ సిఐ లక్ష్మీకాంత్ రెడ్డికి ఫోన్ చేసి ఇసుకను అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ టిప్పర్లు, ట్రాక్టర్ దారులపై కేసులు నమోదు చేయాలని సిఐని ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో తాడిపత్రి రూరల్ సిఐ, ఎమ్మెల్యే మధ్య వాదోప వాదాలు జరిగినట్లు తెలియవచ్చింది. వారి మధ్య సంభాషణ ఏం జరిగిందన్నది

మిగతా 4లో..

# సీఐ క్షమాపణకు ఎమ్మెల్యే జేసీ పట్టు

- అక్రమ ఇసుక రవాణాపై ఇరువురి మధ్య వాగ్వాదం - వర్షంలోనూ ఆగని ఎమ్మెల్యే నిరసన



వర్షంలో తడుస్తూనే ఆందోళనలో పాల్గొన్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి

**తాడిపత్రి, ఆగస్టు 27, ప్రభాతవార్త**

అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో కఠినంగా వ్యవహరించాలన్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి ఆదేశాలను సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి ధిక్కరించడంపై మంగళవారం తాడిపత్రిలో ఉద్రిక్తత నెలకొంది. పెన్నానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలపై కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డిని ఆదేశించడం, నీవు చెబితే వినాలా అంటూ సీఐ సమాధానం చెప్పడంతో ఇరువురి మధ్య ఫోన్‌లో వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యే తన అనుచరులతో కలసి కడపరోడ్డులోని రూరల్ పోలీసు స్టేషన్ వద్దకు తరలివచ్చారు.

పోలీసు స్టేషన్ ఎదుట బైఠాయించిన అనుచరులు సీఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ సీఐ డౌన్ డౌన్ అంటూ వర్షంలో తడుస్తూనే ఆందోళన చేపట్టారు. డీఎస్పీ జనార్ధన్‌నాయుడు, పట్టణ సీఐ నాగేంద్ర ప్రసాద్‌లు సంఘటనా స్థలానికి తరలివచ్చి ఎమ్మెల్యేకు నచ్చచెప్పినా, ఎస్పీ జగదీష్‌తో ఫోన్‌లో మాట్లాడించినా ఎమ్మెల్యే ససేమిరా అంటూ దాదాపు నాలుగున్నర గంటలపాటు నిరసనలో పాల్గొన్నారు. భారీగా ట్రాఫిక్ స్థంబించిపోవడంతో సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డితో పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడించారు. డీఎస్పీ ఫోన్ ద్వారా వీడియో కాల్ చేయించి సీఐతో క్షమాపణ చెప్పించడంతో ఎమ్మెల్యే ఆందోళన విరమించారు.

# మీ తీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం

- లేపాక్షి ఎంజెపి హాస్టల్ సిబ్బందిపై మంత్రి సవిత ఫైర్
- హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి
- బాత్‌రూములు అపరిశుభ్రతపై మంత్రి మండిపాటు
- బియ్యంలో పురుగులు ఉండడంపై మంత్రి ఆగ్రహం
- రిజిస్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యంపై మంత్రి అసహనం
- ఏ సమస్య ఉన్నా స్వయంగా నాకు ఫోన్ చేయండి



మరుగుదొడ్ల అపరిశుభ్రతపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దృశ్యం



తాగునీటిని పరిశీలిస్తున్న మంత్రి



భోజన నాణ్యతను పరిశీలిస్తున్న మంత్రి సవిత

**లేపాక్షి, ఆగస్టు 27 ప్రభాతవార్త**

మీ ఇళ్లల్లో పిల్లలను అపరిశుభ్రమైన వాతావరణంలో పెంచుతారా, పురుగులు అన్నం పెడతారా మీ తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని లేపాక్షి ఎంజెపి బిసి సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బందిని, వార్డెన్‌ను రాష్ట్ర బిసిసంక్షేమశాఖ, చేనేత జౌళిశాఖామంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలం లేపాక్షి ఎంజెపి బిసి సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌ను మంత్రి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ కలియతిరిగి అన్ని గదులు, బాత్‌రూములను పరిశీలించారు. బాత్‌రూములకు డోర్లు, విద్యుత్ సదుపాయం లేకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాత్‌రూముల చుట్టు అపరిశుభ్రత వాతావరణం వుండడంపై పారిశుధ్య సిబ్బందిపై మండిపడ్డారు. హాస్టల్ చుట్టు నీరు నిల్వ వుండడంతో పొరపాటున విద్యార్థులు జారి పడితే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రిన్సిపాల్, వార్డెన్‌ను మంత్రి ప్రశ్నించారు. అపరిశుభ్రతతో పాటు నీరు నిల్వ వుండడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. తాగునీటి ట్యాంకులు కూడా అపరిశుభ్రంగా వుండడంతో ట్యాంకు చుట్టూ పాచి వుండడంతో మంత్రి మండిపడ్డారు. మీ ఇళ్లల్లో ఇలాగే వుంచుతారా మీ పిల్లలకు ఇంటి వంటి చోట్ల నీరు తాగనిస్తారా అంటూ వారిని నిలదీశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా వుండాలని ప్రిన్సిపాల్, వార్డెన్‌ను మంత్రి ఆదేశించారు. హాస్టల్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని, ఎప్పటికప్పుడు వేడి ఆహారం వండి పెట్టాలని వార్డెన్‌కు స్పష్టం చేశారు. విద్యార్థులకు జలుబు, జ్వరం లక్షణాలు వుంటే ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించాలన్నారు. బయటి ఆహారాన్ని హాస్టల్‌లోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దన్నారు. వైద్య సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులను ఇంట్లో పిల్లల మాదిరిగా చూసుకోవాలన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి పేరు పేరునా ఉపాధ్యాయ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మంత్రి సవిత ఆకస్మిక తనిఖీకి రావడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అప్పటికప్పుడు హాస్టల్ పరిసరాలను నీటితో శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ దృశ్యాన్ని చూసి మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తానొచ్చానని ఇప్పుడా శుభ్రం చేయడమని మండిపడ్డారు.

### రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై మండిపాటు

మంత్రి సవిత స్టోర్ రూము, డైనింగ్ హాల్, వంటశాలను తనిఖీ చేశారు. స్టోర్ రూములో రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్లలో సరుకుల వివరాలు చూపకపోవడంపై మండిపడ్డారు. నెల రోజుల నుండి సరుకుల వివరాలు రిజిస్టర్‌లో పొందుపర్చకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం బస్తాలను పరిశీలించగా పురుగులు వుండడాన్ని మంత్రి

మిగతా 3లో..

# "సేద్యం" సినిమా కథ..సీమ రైతు యదార్థగాథే

- రైతు కష్టాలను తెరపై చూపించడం అభినందనీయం
- దళారుల చేతిలో మోసపోతూ రైతులు పడుతున్న బాధలు చిత్ర సారాంశం
- జిఎంఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ ఆధ్వర్యంలో జిఎం సురేష్ నిర్మాత నిర్మాణం
- బెస్ట్ యూనివర్సిటీలో సేద్యం చలనచిత్రం ఆడియో విడుదల
- ఆడియో విడుదలకు హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్



ఆడియో విడుదల సందర్భంగా పోస్టర్లు విడుదల చేస్తున్న నిర్మాత సురేష్



తారాగణాన్ని నిర్మాత సురేష్‌తో పాటు సన్మానిస్తున్న జిఎం శేఖర్

**గోరంట్ల, ఆగస్టు 27 ప్రభాతవార్త**

రాయలసీమ ప్రాంతంలో అనేక సమస్యలతో పాటు దళారుల చేతిలో మోసపోతున్న రైతు జీవితాన్ని వాస్తవ కథనంగా తెరకెక్కిన కథ సేద్యం సినిమా అని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం శేఖర్ పేరొకన్నారు. గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో మంగళవారంన సేద్యం చలనచిత్రం ఆడియో విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆడియో కార్యక్రమానికి జిఎం శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిఎంఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ అధినేత నిర్మాత పారిశ్రామికవేత్త సురేష్ నిర్మించిన సేద్యం చలనచిత్రం ఆడియోను విడుదల చేశారు. ఈ సందర్బంగా జిఎం శేఖర్ మాట్లాడుతూ రాయలసీమ బాక్‌గ్రౌండ్‌గా రైతుల ఆత్మహత్యల యదార్థగాథని సినిమాగా చిత్రీకరించడం దళారుల చేతిలో రైతులు మోసపోతున్న సంఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించడం అభినందనీయమన్నారు. సేద్యం సినిమా సెప్టెంబర్ 6న జిఎంఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేయబోతున్నట్లు నిర్మాత సురేష్ తెలిపారు. చంద్రకాంత్ పసుపులేటి దర్శకత్వంలో రూపొందించిన ఈ చిత్రంలో సినీ హీరో వికాస్, హీరోయిన్ విద్యతో పాటు నటీనటులు, బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, మేదర శ్రీనివాసులు, యూనివర్సిటీ బీమ్ లక్ష్మీనసప్ప, సుబ్రమణ్యం, రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ పనులు వేగవంతంగా చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త**

జిల్లాలో అమృత్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పబ్లిక్ హెల్త్ శాఖ పరిధిలో చేపట్టిన అమృత్ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ కింద పట్టణ ప్రాంతాల్లో చేపట్టిన పనులను త్వరగా చేపట్టేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భారత ప్రభుత్వం అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్‌ను ప్రారంభించిందని ముఖ్యంగా పట్టణ పేదల జీవన నాణ్యతను మెరుగుపరిచేందుకు నీటి సరఫరా, మురుగునీటి పారుదల, పట్టణ రవాణా, పార్కులు వంటి ప్రాథమిక పౌర సౌకర్యాలను అందించే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. 2016-20 కింద అనంతపురం, గుంతకల్లు, తాడిపత్రి మున్సిపాలిటీల్లో 265 కోట్ల రూపాయల పనులు చేపట్టగా వాటిని వేగంగా చేపట్టాలన్నారు. అమృత్ 2.0 కింద అనంతపురం నగరపాలకసంస్థ, తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుత్తి మున్సిపాలిటీల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు 283.89 కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా ఆయా పనులను ప్రాధాన్యత క్రమంలో గ్రౌండ్ చేసి త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తాగునీటి పనులకు ప్రాధాన్యత ఇచ్చి పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, నగరపాలక సంస్థ కమీషనర్ పివివిఎస్ మూర్తి, పబ్లిక్ హెల్త్ ఇఇ సతీష్‌చంద్ర, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌ఇ సంపత్‌కుమార్, హార్టికల్చర్ డిడి నరసింహారావు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

### ఉద్యోగాలిప్పిస్తామని నమ్మించారు..

# లక్షల రూపాయలు దోచుకున్నారు..!



ముగ్గురికి ఉద్యోగాలు ఇచ్చిన ఉరవకొండలోని సెంట్రల్ ఉన్నత పాఠశాల

- బడా కార్పొరేట్ కంపెనీ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ పేరుతో ఘరానా మోసం
- జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో వివిధ ఉద్యోగాల పేరుతో రూ.లక్షలు వసూళ్ళు
- మోసగాళ్ళకు సంపూర్ణంగా సహకరించిన విద్యాశాఖలోని కొందరు అధికారులు
- ఎడ్యుకేషన్ ఫౌండేషన్ లేఖలతో ఉద్యోగాల్లో పెట్టుకున్న పాఠశాలల హెచ్‌ఎంలు
- నెలల తరబడి పనిచేస్తున్నా జీతాలు అందక మోసపోయిన నిరుద్యోగులు

**ఉరవకొండ, ఆగస్టు 27 ప్రభాతవార్త**

జాతీయ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఒక బడా కార్పొరేట్ కంపెనీ నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ ఫౌండేషన్ పేరు చెప్పుకొని ఉన్నత పాఠశాలల్లో ఐటీ, డిజిటల్ స్కిల్ ట్రైనర్, వాలంటీర్ డిజిటల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్‌గా ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉరవకొండ ప్రాంతంలో ఉద్యోగాన్వేషణలో ఉన్న అమాయకులైన నిరుద్యోగులను నమ్మించి వారి నుండి లక్షలాది రూపాయలు దోచుకుందో ఘరానా మోసగాళ్ళ ముఠా. లేని పోస్టులను క్రియేట్ చేసి ఆ పోస్టుల్లో నిరుద్యోగులను నియమించి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ పేరుతో అర్డర్ కాపీలు ఇచ్చి విద్యాశాఖలోని కొందరు అధికారులను ప్రసన్నం చేసుకొని మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో వారిని ఉద్యోగాల్లో నియమించిందా ముఠా. ఎన్ని నెలలు పనిచేసినా సదరు ఎడ్యుకేషన్ ఫౌండేషన్ నుండి గట్టిగా ప్రశ్నించిన ఒకరిద్దరికి ఒకటి రెండు నెలలు మినహా మిగతా వారికి జీతాలు పడకపోవడంతో తాము మోసపోయామని గ్రహించిన నిరుద్యోగులు గగ్గోలు పెడుతున్నారు. తమను అమాయకులను చేసిన డబ్బు కాజేసిన వారిలో ఉరవకొండ ప్రాంతానికి చెందిన నాటి అధికార పార్టీకు చెందిన నాయకుడిగా చెలామణి అయిన ప్రైవేటు విద్యాసంస్థను నిర్వహిస్తున్న ఒక వ్యక్తితోపాటు మరికొందరు మధ్యవర్తులు, భాగస్వాములని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే...

ఉన్నత పాఠశాలల్లో ఏవైనా ఉద్యోగాలను ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్టు పద్దతిన, థర్డ్ పార్టీ కింద భర్తీ చేయాలంటే జిల్లా అధికారులు ఆయా పాఠశాలల్లో ఖాళీలను గుర్తిస్తూ జీతభత్యాలు తదితర అంశాలతో నోటిఫికేషన్ జారీచేసి అర్హత కల్గిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు చేపట్టడం పరిపాటి. అయితే గత ఏడాది కొందరు ఘరానా మోసగాళ్ళు దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా పేరు ప్రఖ్యాతలు పొందిన ఒక బడా కార్పొరేట్ కంపెనీ ముంబాయి కేంద్రంగా నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ ఫౌండేషన్ పేరుతో నిరుద్యోగులను నమ్మించి తమ బుట్టలో వేసుకొని లక్షలాది రూపాయలు దోచుకున్నారు. 500 పైచీలకు విద్యార్థుల సంఖ్య ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాలలను లక్ష్యంగా చేసుకొని ఐటీ, డిజిటల్ స్కిల్ ట్రైనర్, వాలంటీర్ డిజిటల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ లాంటి లేని పోస్టులను క్రియేట్ చేసి సదరు ఆ ఉద్యోగాలకు ఒక్కో నిరుద్యోగి నుండి రూ.1.2 లక్షల నుండి రూ.1.5 లక్షల వరకు వసూళు చేసుకున్నారు. పథకం ప్రకారమే సదరు ఎడ్యుకేషన్ ఫౌండేషన్ పేరుతో నియామక ఉత్తర్వులను తయారుచేసి డబ్బులిచ్చిన వారికి వాటిని ఇచ్చి వారే ఫలానా పాఠశాలకు వెళ్లి మీరు ఉద్యోగాల్లో చేరండని సూచించారు. గత విద్యా సంవత్సరం ఆరంభంలో కొందరు, మధ్యలో కొందరు నిరుద్యోగులు పట్టణంలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలికోన్నత పాఠశాల, బూదగవి జెడ్పీ ఉన్నత పాఠశాల, కొట్టాలపల్లి జెడ్పీ హైస్కూల్‌తోపాటు ఉరవకొండ ప్రాంతంలోని ఇతర హైస్కూళ్లకు ఆర్డర్

మిగతా 4లో..

# ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల వద్దకే పాలన తరహాలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని త్వరలో అందుకు సంబంధించిన తేదీలను తెలియజేస్తామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి రెవెన్యూ సదస్సులు, ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు, డ్వామా పనులు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిఆల్ల అధికారులకు సంబంధిత ఆర్‌డిఓలకు, తహాశీల్దార్‌లకు,

మిగతా 3లో..

02ATP26_02ATP26.qxd 26-08-2024 PM 10:48 Page 1



## యువత కోసం మరో కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త**



కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

యువతకి స్వయం ఉపాధి కోసం కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు చేస్తున్న గొప్ప కార్యక్రమం. ఎస్ఆర్సి ట్రస్ట్, అభయ ఫౌండేషన్ వారి సయుంక్త నిర్వహణలో ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులు, డ్రైవింగ్, టైలరింగ్, మెహందీ, బ్యూటీషియన్, మొబైల్ రిపేర్ వంటి శిక్షణ తరగతులు యువత కోసం క ళ్యాణదుర్గం నియోజకవర్గం మార్కెట్ యార్డ్‌లో ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించిన అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సిఎస్ బాలచంద్ర సుంకు, బాలాజీ, తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్ టౌన్ కన్వీనర్ సర్మాస్ వలి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం కార్యక్రమంలో పాల్గొన్నవారు క్లస్టర్ ఇన్‌చార్జ్ మురళీ, మైనార్టీ నాయకుడు శామీర్, ఆకుల రెహమాన్, సునీల్‌కుమార్, బసవరాజు, పవన్ యాదవ్, ప్రకాష్, లోర వెంకటేషులు, ఎర్రగుడి వెంకటేష్, ప్రకాష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## జనసేనాపార్టీలోకి నాగిరెడ్డిపల్లి యువకులు

**బ్రహ్మసముద్రం అగస్ట్ 26 ప్రభాతవార్త,**



పార్టీకండువా వేస్తున్న దృశ్యం

మండంలోని నాగి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన 30 మంది యువకులు కళ్యాణ దుర్గం జనసేనా ఇన్ ఛార్జ్ బాల్యం రాజేష్, మండల జనసేనా అధ్యక్షుడు రాయుడు అధ్వర్యంలో జనసేనా పార్టీలోకి చేరారు. మండంలోని నాగిరెడ్డి పల్లిలో సెప్టెంబర్ 02 జనసేనా అధినేత పవన్‌కళ్యాణ్‌గారి జన్మదినవేడుకలకు సంభందించి నాగిరెడ్డిపల్లిలో సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన 30మంది యువకులు జనసేనాపార్టీ సిద్దంతాలునచ్చిన యువకులు పార్టీలోని రావడం సంతోషంగావుందని జనసేనా మండల,తాలూకా ఇన్‌చార్జ్‌లు అన్నారు.ఈ కార్యక్రమంలో మండంలోని పలువురు జనసేనా నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు




కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

**కంబదూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త**

కంబదూరు మండలం కదిరిదేవరపల్లి గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మండపాన్ని ఏర్పాటు చేసి కృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




కృష్ణుని వేషధారణలో చిన్నారి

**శెట్టూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త**

కృష్ణాష్టమి పండుగను జరుపుకున్నారు ప్రజలు, తమపిల్లలను శ్రీకృష్ణుడి వేషధారణ, గోపిక వేషధారణల్లో అలంకరించారు. అదే విధంగా పాఠశాలల్లో సైతం చిన్నారులు వివిధ వేషధారణల్లో వచ్చి కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. మరికొన్ని పాఠశాలలో శ్రీకృష్ణుడు ఉట్టికొట్టే కార్యక్రం నిర్వహిస్తుంటే, గోపికలు ఉట్టిని లాగే కార్యక్రమాన్ని అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా ఆయన విశిష్టతను తెలియజేశారు.

## భక్తి శ్రద్దలతో కృష్ణాష్టమి వేడుకలు

**తాడిమర్రి, ఆగస్టు 26 ప్రభాతవార్త**



కృష్ణుని వేషధారణలో చిన్నారి

తాడిమర్రి మండలంలో కృష్ణాష్టమి పర్వదినాన్ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమతమ ఇళ్లల్లోనూ, దేవాలయాల్లోనూ విగ్రహాలను, పంచామృతాభిషేకాలు నిర్వహించి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్నారులను కృష్ణుని వేషధారణలో గోపిక వేషంలో అలంకరించుకుని ఫోటోలు తీసి ముగ్దులయ్యారు. తమ పిల్లలు శ్రీకృష్ణుని ఆకారంలో ఉండటం చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆలయానికి తగిన భద్రత కల్పిస్తాం

**హిందూపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయానికి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ కోరిన విధంగా ఉన్నతాధికారుల సూచనలతో తగిన భద్రత ఏర్పాటు చేస్తామని హిందూపురం రూరల్ సిఐ జనార్థన్ హామీ ఇచ్చారు. సోమవారం రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు తీసుకున్న సిఐ జనార్ధన్‌ను రామానందన్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మా నించారు.



సిఐని సన్మా నిస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యేను కలిసిన ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ మరియు జిల్లా నాయకులు



ఎమ్మెల్యే కాలవను సన్మానిస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం

**డి.హీరేహాళ్, ఆగస్టు 26 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గంలో ఉన్న ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్‌లు అందరూ రాయదుర్గం శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రైవేట్ స్కూల్ ఎదుర్కొంటున్న సమస్యలను అపుస్మ(ఆంధ్రప్రదేశ్ ఆన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి మరియు జిల్లా నాయకులు ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ ఎమ్మెల్యేకు వివరించారు. దానికి శాసనసభ్యులు మాట్లాడుతూ తమ పరిధిలో మీ సమస్యలను పరిష్కారం కావడానికి కావల్సి నటువంటి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారన్నారు.

**రాయదుర్గం తాలుకా నూతన కమిటి ఎంపిక....**

సెయింట్ పాల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం నూతన కమిటిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమిటిలో రాయదుర్గం గౌరవాధ్యక్షులుగా కవిత(స్టాన్ వ్యాలీ ఇంగ్లీష్‌మీడియం స్కూల్), అధ్యక్షులుగా యం.వన్నూర్‌స్వామి(బాలమేధావి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్, కల్యం), జనరల్ సెక్రెటరీగా కెకె.హెచ్. హతావుల్లా(హతావుల్లా ఇంగ్లీష్‌మీడియం స్కూల్ కణేకల్లు), ట్రెజరర్‌గా సుగుణ జ్యోతి(సెయింట్ పాల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ రాయదుర్గం)ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతనంగా జిల్లా బాడీలోకి డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.రుక్మిణిని, జాయింట్(వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ రాయదుర్గం), సెక్రెటరీగా రవికుమార్( శ్రీ విద్యానికేతన్ కణేకల్లు మరియు ఈసీ మెంబర్‌గా మీనా కుమారీ మంరియు రాయదుర్గం అసెంబ్లీకి వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీ రాజగోపాల్, జాయింట్ సెక్రెటరీగా అన్వర్‌బాష, గౌరవ సలహాదారులుగా అయుఖ్ ఖాన్ ఎంపిక చేయడం జరిగింది. సమస్యలన్నిటిని కూడా ముందుకు తీసుకొనిపోయి పరిష్కారం చేయడానికి అందరూ కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు పి.కుసుమ పుల్లారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ కరెస్పాండెంట్స్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.సుబ్బారెడ్డి మరియు రాష్రస్ట కనీన్వనర్ యం.నాగరాజు, జిల్లా నాయకులు సూర్యనారాయణ, కళ్యాణదుర్గం కొత్తపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప

**డి.హీరేహాళ్, ఆగస్టు 26 ప్రభాతవార్త**

జననేత రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ఆ సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, బొమ్మనహాళ్ మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు వన్నప్ప, మిత్రులతో కలిసి కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కృష్ణాష్టమి రోజు జన్మించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి వేడుకల్లో నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు, కుల, మతాలకతీతంగా ఆయా సామాజిక వర్గాలకు చెందిన మిత్రులు, బంధువులు, అభిమానులతో పాటు పలువురు ఉద్యోగులు ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాయదుర్గం పట్టణంలోని లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సంఘం సభ్యులు బండి జన్మదిన వేడుకల్లో ప్రత్యేకంగా తయూరు చేయించిన కేక్‌ను కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన జన్మదిన వేడుకల్లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ఆంజి బృందం, సిపిఐ నాయకులు కొట్రేష్ బృందం, మిత్రుడు టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ బృందం, కర్ణాటక చిత్రదుర్గం జిల్లా డిఎస్ఎస్ అధ్యక్షులు డిఆర్.ఉమేష్ తదితరులు ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని వ్యక్తపరించారు. ఈ కార్యక్రమంలో మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్దలింగప్ప, తిప్పేస్వామి, హనుమంతు, చంటి యాదవ్, అడిగుప్ప నగేష్, కొండాపురం శీనా, శివ తదితరులు హాజరైయ్యారు.

## వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోండి



పంటలను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

**రాయదుర్గం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

నియోజకవర్గం వ్యాప్తంగా కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటలను, రైతులను ఆదుకోవాలని సిపిఐ, ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ తాలుకా కార్యవర్గ సభ్యుడు కొట్రేష్, ఏపి రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు నరసింహులు సోమవారం నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులు వివిధ రకాల పంటలను వేసి కురిసిన వర్షాలతో తీవ్రంగా నష్టపోయారన్నారు. పంటల కోసం బంగారు తాకట్టు పెట్టి అప్పులు చేసి ఈ సారైనా కష్టాలు తీరుతాయని ఆశించిన రైతులకు తీవ్ర నష్టాన్ని చవిచూడడంతో వేళలో పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఏడిఏ లక్ష్మణనాయక్ కూడా ఓ ప్రకటన విడుదల చేస్తూ కేవలం 166ఎకరాలు మాత్రమే వర్షానికి నష్టపోయినట్లు నివేదిక వెల్లడించారని, నియోజకవర్గం వ్యాప్తంగా ఏడిఏ పరిశీన చేపడితే వేళ ఎకరాలు పంటలు నష్టపోయిన సందర్భంరాలు ఉన్నాయని, ఇవన్నీ తెలియకుండా ముందస్తుగా ఇలా ప్రకటన ఇవ్వడం సరైన పద్దతి కాదని వారు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాల్సి ది పోయి ప్రకటనలతో రైతుల మీద ఆశలు చెలకండి అని, పూర్తిగా సమగ్రంగా ఈ క్రాప్ కూడా నమోదు చేసి రైతులకు న్యాయం చేయాలని తెలియజేశారు. రాయదుర్గం మండల వ్యాప్తంగా కాశీపురం, కెంచానపల్లి, బొమ్మక్కపల్లి, మల్లాపురం, కదరంపల్లి, మొలకాపురం గ్రామాల్లో రైతులు పండించిన పంటలను మూర్కెట్లోకి తీసుకెళ్లితే తిరిగి వెన్నకు పంపించడం జరిగిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులను అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన పంటలకు సమగ్రవిచారణ చేపట్టి నష్టపోయిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలలో సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, సిపిఐ నాయకులు కుమార్, ఆంజి, దివాకర్, సురేష్, పంటల రైతులు పాల్గొన్నారు.

## ఎన్‌డిఎ హయాంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ బలోపేతం

- జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ మణికంఠ



జనసేన నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

గత వైకాపా ప్రభుత్వ హయాంలో బలహీనంగా మారిన గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎన్‌డిఎ ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ వాసగిరి మణికంఠ పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగా గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ చొరవతో రాష్ట్రం వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధికై 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. 87 రకాల పనులు గుర్తించి 4,500 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో సర్పంచుకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలను భాగస్వాములను చేయడం ఎన్‌డిఎ ప్రభుత్వానికి దక్కిందన్నారు. తద్వారా గ్రామ స్వరాజ్యపాలన సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ, గ్రామీణ కన్వీనర్లు పాటిల్ సురేష్‌రాయల్, చిన్నవెంకటేశులు, నాయకులు బోయగడ్డ బ్రహ్మయ్య, వెంకటపతి, ఓబులేసు, గోరంట్ల నాగయ్యరాయల్, మురళి, ధనుంజయ, హుసేన్, కార్తిక్, షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## యుపిఎస్ పెన్షన్ విధానంపై రైల్వే కార్మికులు సంబరాలు



రైల్వే కార్మికులు సంబరాలు చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానం రద్దు చేసి యుపిఎస్ పెన్షన్ విధానాన్ని అమలులోకి తేవడం పట్ల సోమవారం రైల్వే కార్మికులు సంబరాలు చేసుకున్నారు. దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో హెడ్‌క్వార్టర్స్ బ్రాంచ్, ఓపెన్‌బ్రాంచ్, డీజిల్‌షెడ్ బ్రాంచ్‌లో కార్మికులు టీ విరామ సమయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మనోహర్‌బాబు, కార్యదర్శి మనోహర్, అక్తర్, విష్ణుప్రియ, శ్రీదేవి, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**గుత్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

గుత్తి, గుత్తిఆర్ఎస్, గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానం, కొత్తపేట శివారులోని శ్రీకృష్ణుని ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. చర్చిరోడ్డులోని ప్రభోదానందసేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6 అడుగుల శ్రీకృష్ణుని విగ్రహం అందరిని అలరించింది. పది రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## గుత్తిలో చోరీ



చోరీ జరిగిన దృశ్యం

**గుత్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

పట్టణంలోని తాడిపత్రిరోడ్డులో వున్న సమీన్ స్టీల్స్, సిమెంట్ దుకాణంలో చోరీ జరిగింది. ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని అగంతుకులు పైన రేకులు కోసి షాపులోకి చొరబడ్డారు. క్యాష్ కౌంటర్‌లో వున్న దాదాపు 15 వేల రూపాయల నగదు అపహరించినట్లు బాధితుడు జమీర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ నబీరసూల్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు ఢీ కొని వ్యక్తి మృతి

**గుత్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త**



వ్యక్తి మృతి చెందిన దృశ్యం

గుత్తి జిఆర్‌పి పరిధిలో గుత్తి - పెండేకల్లు నడుమ పగిడి రాయి సమీపంలో సోమవారం ప్రమాదవశాత్తు రైలు ఢీ కొని పావన్న (53) అనే వ్యక్తి మృతి చెందాడు. జొన్నగిరి గ్రామానికి చెందిన ఇతను రైల్వేట్రాక్ దాటుతుండగా రైలు ఢీ కొనడంతో మృతి చెందాడు. ఈ మేరకు జిఆర్‌పి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మల్లేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం

- శ్రావణ చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు

**ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త**

పట్టణంలోని పురాతన మల్లేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ నామ సంవత్సరం శ్రావణ చివరి సోమవారం సందర్భంగా స్వామివారి మూలవిరాట్‌కు రుద్రాభిషేకం, పంచామృ తాభిషేకం, పల్లకీ సేవ నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతా లకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని పూజలు, అర్చనలు చేయించారు. ఆలయ కమిటీ వారికి తీర్థ ప్రసాదాలు అందించింది.



ప్రత్యేకాలంకరణలో మల్లేశ్వరస్వామి మూలవిరాట్

## జిల్లాస్థాయి యోగ పోటీల్లో ఉరవకొండ విద్యార్థుల ప్రతిభ

-ట్రెడిషనల్ జూనియర్ బాలికలు, ఆర్టిస్ట్ యోగ గ్రూప్ విభాగాల్లో ప్రథమ స్థానం



ప్రథమ స్థానంలో నిలిచి బహుమతి అందుకొంట్ను విద్యార్థిని భరణి



బహుమతులు అందుకొంటున్న హర్షవర్ధన్, యువరాజు, మణికంఠ, విఘ్నేశ్వర, హేమ సాత్విక్

**ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త**

అనంతపురంలోని యోగ భారత్ ఆధ్వర్యంలో వివేకానంద కేంద్రాల్లో నిర్వహించిన జిల్లాస్థాయి యోగ పోటీల్లో ఉరవకొండకు చెందిన, నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత విద్యా, వికాస శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ట్రెడిషనల్ జూనియర్ బాలికలు, ఆర్టిస్ట్ యోగ గ్రూప్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారని యోగ మాస్టర్, నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వెంకట్ తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భరణి అనే విద్యార్థిని ట్రెడిషనల్ జూనియర్ బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిలువగా, చిన్నముష్టూరు గ్రామంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు హర్షవర్ధన్, యువరాజు, ఉరవకొండలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలకు చెందిన మణికంఠ, విఘ్నేశ్వర, వివేకానంద పాఠశాలకు చెందిన హేమసాత్విక్ ఆర్టిస్ట్ యోగ గ్రూప్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. అనంతపురంలోని ఆదివారం రాత్రి జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారన్నారు. ఈ విద్యార్థులందరూ సెప్టెంబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

## వైభవంగా కొనకొండ్ల విరక్తిమఠం పీఠాధిపతి మహాలింగస్వామి పట్టాభిషేక మహోత్సవం

-హాజరైన గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవరాజేంద్రస్వామి తదితరులు



పీఠాధిపతి మహాలింగస్వామి వారి పట్టాభిషేక మహోత్సవం దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని విరక్తి మఠం నూతన పీఠాధిపతి పూజ్య మ॥ ని॥ ప్ర॥ మహాలింగస్వామి పట్టాభిషేక మహోత్సవం స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం శ్రావణ అష్టమి సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవరాజేంద్ర స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉదయం బ్రహ్మి ముహూర్తంలో మఠంలోని తొలి పీఠాధిపతి సిద్దేశ్వరస్వామి, ఇతర పీఠాధిపతుల సమాధులకు మహారుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. షట్‌స్థల ధ్వజారోహణ మహోత్సవం అనంతరం మహాలింగస్వామిను పీఠాధిపతిగా పట్టాభిషేకం నిర్వహించి మఠం నిర్వహణ బాధ్యతలను అప్పగించి వేద ఆశీర్వాదం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా నూతన పీఠాధిపతి మహాలింగస్వామి మాట్లాడుతూ సిద్దేశ్వరస్వామి, ఇతర పీఠాధిపతుల ఆశీస్సులతో మఠంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మఠం భక్తులతోపాటు అడవి అమరేశ్వర శ్రీక్షేత్రం శాంతమల్ల మహాస్వామి, హాల్వి చరణగిరి సంస్థాన మఠం అభినవ మహాంత మహాస్వామి, బళ్లారి కళ్యాణిస్వామి మఠం కళ్యాణ మహాస్వామి, షాపుర్ పక్కిరేశ్వర మఠం గురుపాద మహాస్వామి, చిత్తపుర్ కంభాళేశ్వర మఠం సోమశేఖర శివాచార్య మహాస్వామి, జంగమర హోసహాళ్ళి పురవర్గం మఠం అజాత శంభులింగస్వామి, బళనగూరు మరిశివయోగి మఠం సిద్దబసవ మహాస్వామి, చికలపరివి రుద్రమునీశ్వర మఠం సదాశివ మహాస్వామి, ఆదవాని మండిగిరి మఠం గురుసిద్ధ మహాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగు, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

-చెత్తాచెదారం తొలగించి, మురుగు కాలువల శుభ్రం

-వర్షపునీరు నిల్చున్నచోట ఆయిల్ బాల్స్, రాత్రిపూట ఫాగింగ్



చెత్తచెదారం శుభ్రంచేసి పొడి సున్నం చల్లుతున్న పారిశుద్ధ్య కార్మికుడు



పిచ్చిమొక్కలను జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు, దోమల నివారణకు మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇటీవలి కాలంలో వర్షాలు కురవడంతో దోమల బెడద అధికంగా ఉండటంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ పారిశుద్ధ్యం మెరుగుపై దృష్టి కేంద్రీకరించి ప్రధాన రహదారిలోని డివైడర్లకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తచెదారం, మట్టి కుప్పలను పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు ఇతరత్రా ప్రదేశాల్లోని చెత్త దిబ్బలను తొలగించి మురుగునీటి కాలువలను శుభ్రం చేయించారు. వర్షపునీరు నిల్వవున్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయించి మిలాతిన్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. దోమల నివారణకై సాయంత్రం మొదలు రాత్రి వరకు పలు వీధుల్లో ఫాగింగ్ చేయిస్తున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంతోపాటు ప్రజలు సీజినల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకొంటున్నామని అన్నారు.

# 101 సంవత్సరాల బండారు సావిత్రమ్మ ఆకస్మిక మరణం

అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, వృద్ధ మహిళ 101 సంవత్సరాల బండారు సావిత్రమ్మ కృష్ణాష్టమి పర్వదినం రోజు సోమవారం రాత్రి ఎనిమిదిన్నర గంటలకు మరణించారు. అనంతపురం నగరంలో ఉన్న కోర్ట్ రోడ్డులో ఉన్న తన నివాసంలో ఆమె తుది శ్వాస విడిచారు. అనునిత్యం భగవద్గీత పారాయణం చేస్తూ తనకు తెలిసిన ఆధ్యాత్మిక విషయాలను పలక మీద బలపముతో రాసి, ఇతరులతో చదివించేవారు. తన సైగలతో తెలుగు, ఆంగ్ల భాషలలో పలు విషయములను రాసి చూపించేవారు. ఈమె తెలుగు, కన్నడ, ఆంగ్లం, హిందీ అనర్గళంగా మాట్లాడేవారు. ఆంగ్ల భాషలో భగవద్గీత శ్లోకములను, వాటి తాత్పర్యమును ఈమె నోటితో చెప్పగల సమర్థురాలు. ఈమెకు ఆరుగురు కుమారులు, ఒక కుతమర్తె ఉన్నారు. ఈమె ఇద్దరు కుమారులు, ఒక కుతమర్తె స్వర్గస్తు లైనారు, బండారు సావిత్ర మ్మ మహాత్మా గాంధీ నిర్వహించిన ఉప్పు సత్యగ్రమంలో కూడా చురుగ్గా పాల్గొన్నారు. భగవద్గీత గ్రంథమును తెలుగు భాష నుంచి ఆంగ్ల భాషలోనికి అనువాదం చేశారు. ఈమె నాలుగవ కుమారుడు బండారు మధుసూధన్ రావు విశ్రాంత తహశీల్దార్. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయవాదిగా వ్యవహరి స్తున్నారు. ఇతర కుమారులు కూడా వివిధ ప్రభుత్వ శాఖల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అధికార బాధ్యతలు నిర్వర్తిం చారు. బండారు సావిత్రమ్మ మృతికి పలువరు సంతాపం ,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బండారు సావిత్రమ్మ ఆకస్మిక మరణ వార్త తెలుసుకున్న పలువురు అధికార, అనధికార ప్రము ఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఆమె మృతదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించారు. విశ్రాంత తహశీల్దారు పాలసముద్రం నాగరాజు, ఆర్.మాధవరెడ్డి, యాదవల్లి సుబ్రహ్మణ్యం, అట్టి కేదార్‌నాథ్, యాగంటి రామకృష్ణారెడ్డి, బుక్కపట్నం కరణం లక్ష్మి శ్రీధర్‌రావు, పినదరి శంకరనారాయ ణరావు, తెలకపల్లి శ్రీనివాస్ శర్మ, కెవి ఎస్ చలపతి రెడ్డి తదితరులతోపాటు పలువురు ఆమె మృతదేహా నికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.



బండారు సావిత్రమ్మ (ఫైల్‌ఫోటో)

# సీజనల్ వ్యాధుల నియంత్రణపై వైద్యాధికారులతో ఆరోగ్య మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

ధర్మవరం రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో సీజన్ వ్యాధుల నియంత్రణపై సచివాలయం నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, డయేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రుల్లో పారిశుద్యం, పర్యావరణ పరిశుభ్రతపైన జాగ్రత్తలు తీసుకోవాలని, దీనికి సంబంధించి పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి ప్రణాళికతో ముందుకెళ్లాలని కోరారు. మురుగు నీరు నిల్వ ఉండ కుండా చూసు కోవాలని, ఆయిల్ బాల్స్ వేసి దోమలు పెరుగుదలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో దోమ తెరలు పంపిణీ, వాటిని ఎలా వాడాలో అక్కడి ప్రజలకు సూచించాలని చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులు వ్యాధుల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బం దికి ఆయన ఆదేశించారు.



వీసీ ద్వారా సమీక్ష నిర్వ హిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల సర్వీసెస్ అసోషియేషన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల సర్వీసెస్ అసోషియేషన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఆగస్టు 24న తీసుకున్న నిర్ణయం ప్రకారం మంగళవారం అనంతపురం జాయింట్ కమిషనర్ ఆఫీసులో మధ్యాహ్నం భోజన సమయ ంలో ప్రదర్శించారు. ఈ శాఖలో 2.0 రియోగ్రేషన్ పేరుతో జరిగిన అన్యాయాలను గురించి అలాగే జిఎస్‌టిఓఓలకు సరైన వర్క్ ఫంక్షన్ ఏర్పాటు చేయానలి, పూర్వపు బదిలీల పున: సమీక్ష చేయానలి, సర్కిల్ వ్యవస్థ పూర్వపు స్థితికి తీసుకురావాలని, ఆర్ఓ ఆఫీస్‌లను రద్దు చేయాలని, ప్రస్తుతం బదిలీలు వాయిదా వేయాలని, పై విషయాలు అన్నియు సానుకూలంగా పరిష్క రిం చిన తరువాత బదిలీలు చేపట్టాలని కోరుతున్నాము. నిరసన కార్యక్రమంలో జ్యోతి రాం అధ్యక్షులు, రాఘు వరెడ్డి, ఉపాధ్యక్షులు, గిరిధర్, ఉపాధ్యక్షులు, పాయాజ్ అహమద్, ఉపాధ్యక్షులు, రాఘువరెడ్డి, ఉపాధ్యక్షులు, గిరిధర్, ఉపాధ్యక్షులు, పాయాజ్ అహమద్, ఉపాధ్యక్షులు, హామీదలి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, కృష్ణ, స్పోర్ట్స్ సెక్రెటరీ, వేణుగోపాల్, ఉద్యోగస్తులు అందరూ పాల్గొన్నారు.



రాష్ట్ర సర్వసభ్య సమావేశానికి హాజరైన నేతలు

# సెన్సార్ పూర్తి చేసుకున్న ప్రత్యక్ష దైవం షిర్డిసాయి

## - షిర్డి సాయిబాబాగా నటించిన మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త బ్యూరో

దత్త ఫిల్మ్స్ నిర్మాణంలో మచ్చా రామలింగారెడ్డి షిర్డి సాయిబాబాగా నటించిన ప్రత్యక్ష దైవం షిర్డిసాయి చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుని సర్టిఫికెట్ పొందింది. షిర్డిసాయి బాబా భక్తుల అనుభవాల నేపథ్యంలో నిర్మించిన ఈ చిత్రంలో భానుచందర్, సీత, విజేత, సతీష్, నగర్కర్ మొదలైనవారు నటించారు. ప్రముఖ సంగీత దర్శకులు కిషన్ కవాడియా స్వరాలందించిన ఈ చిత్రంలో ప్రముఖ సినీ గేయ రచయిత కళారత్న డా.బిక్కి కృష్ణ పాటలు రాశారు. మాటలు దాసం వెంకట్రావ్ రాయగా కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం కొండవీటి సత్యం వహించారు. నిర్మాతలుగా యం.ఆర్.రెడ్డి, కోసూరు సుబ్బారావు, వెంకట్‌లు వ్యవహరించారు. ఈ చిత్రంలో మచ్చా రామలిం గారెడ్డి షిర్డిసాయిబాబా పాత్రలో లీనమై నటించారని చిత్రంలోని భక్తి రస సన్నివే శాలు భక్తులను అమితంగా ఆకట్టుకుంటాయని సెన్సార్ బోర్డు సభ్యులు అభినందించారు. ఆద్యాత్మిక చిత్రాలు కరువైన సమయంలో ఇలాం టి ఒక మంచి భక్తిరస చి త్రాన్ని నిర్మించిన నిర్మాతలు సాయిబాబా పాత్రలో నటించిన మచ్చ రామలింగారెడ్డిలు ప్రశంసనీయులన్నారు. కొండవీటి సత్యం స్క్రీన్ ప్లే దర్శకత్వం వహించిన ఈ చిత్రం సెన్సార్ పను లన్నీ పూర్తి చేసుకుని విజయదశమికి విడుదల చేస్తామని నిర్మాతలు యం.ఆర్.రెడ్డి, కోసూరు సుబ్బారావు, పి.వెంకట్ తెలిపారు. ప్రత్యక్ష దైవం షిర్డిసాయి సినిమా తెలుగు, కన్నడ, తమిళ భాషలో నిర్మించడం జరిగింది. తెలుగు సినిమా సెన్సార్ పనులు పూర్తి చేశారు. కన్నడ, తమిళ్ సెన్సార్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రత్యక్ష దైవం షిర్డిసాయి తెలుగు సినిమా సెన్సార్ సర్టిఫికెట్‌ను సెన్సార్ బోర్డు సెక్రెటరీ సభ్యులు నిర్మాతలకు అందజేశారు.



సెన్సార్ సర్టిఫికెట్ చూపు తున్న మచ్చా రామలింగారెడ్డి



షిర్డిసాయిబాబా సినిమా పోస్టర్

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



శ్రీకృష్ణుని పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే



ప్రసాదాలు అందిస్తున్న అర్చకులు

శింగనమల, ఆగస్టు 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద మంగళవారం శింగనమల గ్రామస్తులు నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని పూజా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న యాదవ సోదరులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున వేడుకలకు హాజరయ్యారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## - శ్రీకృష్ణ వేషధారణల్లో పలువురు చిన్నారులు



శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు



బహుమతులను అందజేస్తున్న కరెంట్ సుబ్బయ్య

శింగనమల, ఆగస్టు 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని యాదవులందరూ ఐక్యమత్యంగా గ్రామస్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులందరూ కలిసి శ్రీకృష్ణుని, గోపికల వేషధారణల్లో కార్యక్రమంలో పాల్గొనగా చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సంద ర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిర్వహించారు. యువ కులకు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీకృష్ణుని విగ్రహాన్ని గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహిం చారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విజయం సాధించిన జి.నవీన్‌కుమార్‌కు రూ.1016లను కరెంట్ సుబ్బయ్య అందజేశారు. వచ్చిన భక్తాదులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున శ్రీకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హామీ అమలుపై కలెక్టర్‌తో చర్చించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు మడకశిర నియోజ కవర్గం గుండుమల గ్రామంలో పర్యటించిన సందర్భంగా పలు హామీలపై పలు అభివృద్ధి పనులపై హామీ ఇచ్చారు. హామీ అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ చ ఏతన్‌ను మంగళవారం ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండువ ుల తిప్పే స్వామి కలిసి చర్చించారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలపై చర్చించారు. హామీలకు సంబంధించి నిధులు కేటాయించి ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నెరవేర్చేలా చొరవ చూపాలని వారు కోరారు. నియోజకవర్గంలో వక్క రైతులకు మార్కెట్ సౌకర్యం రాళ్లపల్లి రత్నగిరి రిజర్వాయర్ల నిర్మాణం పరిశ్రమల ఏర్పాటు అదే విధంగా గుండుమల గ్రామంలో పేదలకు ఇళ్ల నిర్మాణం తదితర వాటిపై కలెక్టర్‌తో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరారు.



జిల్లా కలెక్టర్ చేతన్‌తో విన్నవించుకుంటున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# టివి5 వీడియో గ్రాఫర్ స్వర్గీయ శేఖర్ మరణం బాధాకరం

## - ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది - శేఖర్ సంతాప సభలో టిడిపి నాయకులు





నివాళులు అర్పిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

టివి5లో సుదీర్ఘ కాలం పాటు పని చేసిన శేఖర్ మరణం చాలా బాధాకరమని టిడిపి రాష్ట్ర నాయకుడు కోనంకి గంగారామ్, ప్రసన్నాయనపల్లి శ్రీనివాసులు అన్నారు. నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న హోటల్ ఎస్ఆర్ గ్రాండ్‌లో శేఖర్ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ టిడిపి మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిరాయితీ గౌస్ మొహిద్దీన్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కోనంకి గంగాధర్, ప్రసన్నాయనపల్లి శ్రీనివాసులు శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి నాయకులు ప్రసన్నాయనపల్లి శ్రీనివాసులు తన వంతు సాయంగా శేఖర్ కుటుంబానికి 50వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మీడియా రంగంలో చాలా క్రమశిక్షణగా శేఖర్ ఉండేవారని గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతగా ఉండేవారని అన్నారు. అలాంటి వ్యక్తి మరణించారంటే చాలా బాధగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ కచ్చితంగా శేఖర్ కుటుంబానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా జరపాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

గ్రామ/ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలను జరపడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వీటిని పారదర్శకంగా జరపాలని పలువురు ఉద్యోగులు పేర్కొన్నారు. జీఓలోని 5వ నిబంధనలలోని అడ్మినిస్ట్రేటివ్ ఎక్సిజెన్సీ అనే నిబంధనను అడ్డం పెట్టుకొని, కొంత మంది ఉద్యోగులు, వారికి కావాల్సిన స్థానాల కోసం మిగతా ఉద్యోగులను బెదిరిస్తున్నారని, రాజకీయ నాయకుల నుంచి సిఫార్సులు, లేఖలు తెచ్చుకుంటాం మీరు మీ స్థానాల నుంచి బదిలీ కావాల్సిందే అని ఉద్యోగులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని శ్రీపతి, ఎస్.నరేంద్ర తదితరులు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# వాతావరణకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలి - ఏడిఏ రవి,ఏఓ శశికళ,

అనంతపురం రూరల్, ఆగస్టు27ప్రభాతవార్త:

అనంత డివిజన్ పరిధిలోని రైతులందరు వాతావరణకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలని అనంత డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రవి.ఏఓ శశికళ పిలుపునిచ్చారు. మంగళవారం అనంత రూ రల్ మండలం కందుకూరులో గ్రామ స్థాయిలోని రైతులతో ఆత్మ శిక్షణ కార్యక్రమాని ఏడిఏ ఎం.రవి అధ్యక్షతన ఏఓ శశికళ నిర్వహించారు. రైతులు వేసిన పంటలను వారు రైతులతో కలిసి పరిశీలించి విత్తన శుద్ధి గురించి రైతులకు క్లుప్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణకు అనుగుణంగా ప్రతి రైతు అధిక దిగుబడిని ఇచ్చే పంటలను సాగుచేసుకో వాలన్నారు. అదే విధంగా ప్రతి రైతు వారికి ఉన్న పొలంలో పంటలను సాగు చేస్తు ప్రతి రైతు ఒక శాస్త్రవేత్తగా తయారు కావాలన్నారు. రాబోయే కాలంలో ప్రతి రైతు వారి బిడ్డలకు మంచి పరిజ్ఞానిస్తూ వ్యవసాయం వైపు మళ్ళిం చడానికి ప్రయత్నించాలన్నారు. రైతులకు కావాలసిన విత్తనాలను గ్రామం లోని రైతు సేవా కేంద్రంలో ఉంచడం జరిగిందని ఈ అవకాశంను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రత్యామ్నాయ విత్త నాలు కావాలసిన రైతులు వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం వారు రైతులతో కలిసి వేరుశెనగ,ఆ ముదం పంటలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళీకృష్ణ,ఆత్మ ఏటీఎం అనురాధ,రైతు సేవా కేంద్ర సిబ్బందిఅపర్ణ,రైతులు వెంకటస్వామి, రాగేమల్లేష్, బాలకృష్ణ, ఆదినారాయణ,లక్ష్మినారాయణ,శివయ్య,ఆదేప్ప పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న అధికారులు.

# విద్యార్థి మరణంపై సమగ్రమైన విచారణ జరపాలి

## - ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

అనంతపురం రామ్‌నగర్‌లో ఉన్నటువంటి బిసి సంక్షేమ హాస్టల్‌లో ఈ నెల 26వ తేది ఇంటర్మిడియెట్ మొదటి సంవత్సరంచదువుతున్న తేజ అనే విద్యార్థి మరణించడం జరిగింది. మరణంపై సమగ్రమైన విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ గణేష్ నాయక్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఓతూరు పరమేష్, సిద్దులు మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన తేజ అనే విద్యార్థి ప్రభుత్వ జూనియర్ క ళాశాలలో మొదటి సంవత్సరం ఎంపిసి చదువుతున్నారు. తేజ సోమవారం సాయంత్రం రాంనగర్‌లో ఉన్నటువంటి బిసి సంక్షేమ హాస్టల్‌లో బాత్రూంలో టవల్‌తో ఉరివేసుకుని ఉండటం తోటి విద్యార్థులు చూసి ప్రభుత్వ ఆసుపత్రిపికి తరలించడం జరిగిందన్నారు. తరలించినటువంటి సందర్భంలో తల్లిదండ్రులకు సమాచారం అందజేసిన తర్వాత ఘటన స్థలానికి చేరుకున్నతల్లిదండ్రులు తేజ మరణంపై సమగ్రమైన విచారణ చేయాలని కోరారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

# ఆకులు తింటూ నిరసన తెలుపుతున్న సత్యసాయి కార్మికులు

బుక్కరాయసముద్రం, ఆగస్టు 27 ప్రభాతవార్త

సత్యసాయి వాటర్ సప్లైయి ప్రాజెక్టు కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారానికి 6వ రోజు చేరుకుంది. విన్నూతనమైన రీతిలో కార్మికులు ఆకులు తింటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగ కార్మిక నాయకులు రాఘవేంద్రచారి మాట్లడుతూ దివంగతనేత పేదలపెన్నిది మనసున్న మారాజు శ్రీ సత్యసాయిబాబా ఉమ్మడి అనంత పురం జిల్లాలో వైద్యం, తాగునీరు పేదప్రజలకు అందించాలని వాటికి శ్రీకారం చుట్టారు.అందులో బాగంగా ఎంతోమందికి ఆరోగ్య సమస్యలను తీరుస్తా ఉన్నారు.తాగునీరు అందిచి పేదప్రజలను ఆదుకోవాలని ఉద్యేశంతో జిల్లాలోని 600 గ్రామాలకు తాగునీరు వసతి కల్పించారు.ఆయన ఉన్నా నాళ్ళ ప్రాజెక్టులో ఎలాంటి ఇబ్బందులు రాలేదు.ఆయన మరనించిన తరువాత ఆయన స్థాపించిన తాగునీరు ప్రాజెక్టుకు అనేకమైన ఆటంకాలు ఎదురౌతున్నాయి.కార్మికులకు వేతనాలు చెల్లించక 6 మాసాలు కావస్తున్న జీతాలమీదనే బతుకుతున్న కార్మికులు వేతనాలు లేక కుటుంబాలు గడవకు రోడ్డున పడుతున్నారు. అదికారులకు,ప్రజాప్రతినిధులకు ఏమాత్రం పట్టడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తు ఆకులు తింటూ నిరసన తెలుపుతున్నారు.అదికారులు ఇప్పటికైయిన చొరవ చూపి కార్మికుల వేతనాలు చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాని కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్రచారి,దేవదాసు,కిష్టప్ప.లక్ష్మన్న, నాగరాజు,భాస్కర్, నల్లప్ప,విశ్వరూప, జగదీష్,విశ్వనాథ్, కుమార్‌నాయక్, కుమార్‌నాయుడు,నారాయణ,సాగర్,వలి,నరేష్ తదితిరులు పాల్గొన్నారు.



# మీ తీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం



బియ్యంలో పురుగులు వుండడాన్ని గమనిస్తున్న మంత్రి



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

(మొదటి పేజీ తరువాయి )

గమనించారు. ఇటువంటి బియ్యాన్ని పిల్లలకు వండి పెడుతున్నారా అని వార్డెన్‌పై ఫైర్ అయ్యారు. బియ్యాన్ని బాగా శుభ్రం చేసిన తరువాత విద్యార్థులకు వండి పెట్టాలని ఆదేశించారు. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మెను సక్రమంగా అమలు చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల విశ్రాంతి గదులను, బెడ్లను పరిశీలించారు. హాస్టల్‌లో విద్యుత్ సదుపాయంతో పాటు ఫ్యాన్లు లేకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాలి వెలుతురు లేకుండా విద్యార్థులు ఎలా పడుకుంటారని వార్డెన్‌ను నిలదీశారు. తక్షణం గదుల్లో ఫాన్యులు, విద్యుత్ సదుపాయం కల్పించాలని మంత్రి ఆదేశించారు.


### భయం లేకుండా నాకు ఫిర్యాదు చేయండి :

రెసిడెన్షియల్ సిబ్బందిని బయటపెట్టి తరగతి గదుల తలుపులు వేసి విద్యార్థులతో మంత్రి సవిత మాట్లాడారు. సిఎం చంద్రబాబునాయుడు మీ బాగోగుల కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారని ప్రతి రూపాయి కూడా మీకు చేరాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. భోజనం సరిగా పెడుతున్నారా చదువు బాగా చెబుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏఏ ఆటలు ఆడుతున్నారని ఆరా తీశారు. ఏ చిన్న సమస్య వచ్చినా తనతో చెప్పాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. సమస్యలను స్వయంగా తన ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి చెప్పాలని విద్యార్థులకు మంత్రి ఫోన్ నెంబర్ ఇచ్చారు. భయం లేకుండా ఏ సమస్య వున్నా తన దృష్టికి తీసుకరావాన్నారు. మన రాజధాని ఏది, మన ముఖ్యమంత్రి ఎవరూ, మన విద్యాశాఖామంత్రి ఎవరూ అని విద్యార్థులను అడిగి మంత్రి సవిత తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు

(మొదటి పేజీ తరువాయి )

ఎంపిడిఓలకు, మున్సిపల్ కమీషనర్లకు, ఇఓపిఆర్‌డిలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఇన్‌చార్జ్ డిఆర్ఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి విజయేంద్రప్ర సాద్, డిపిఓ విజయ్ కుమార్, గ్రామవార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డితదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, త్వరలో సున్నితమైన భూ సమస్యలపై సదస్సులు నిర్వహిస్తున్నందున సంబంధిత రెవెన్యూ అధికారులు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.



ఈ-పంట నమోదుపై అధికారులకు దిశా నిర్దేశ్యం చేస్తున్న దృశ్యం

### పకడ్బందీగా ఈ పంట నమోదు

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఈపంట నమోదు, ల్యాండ్ ప్రాపర్టీ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తీ చేయాలని ఇందుకు మండల స్థాయి అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ బాధ్యతలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, వివిధశాఖల వందరోజుల ప్రణాళికలపై అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పంట నమోదు 60 శాతం పూర్తయిందని, ఈ క్రకాప్ నమోదు సెప్టెంబర్ 15 వరకు మాత్రమే సమయం ఉందని ఈ లోగా, పంట నమదు వివరాలు పూర్తీ చేయాలన్నారు. ఈ పంటలో కౌలు దారులకు చోటు కల్పించాలని, పంట సాగు హక్కు పత్రాలను పొందిన రైతులకు నమోదులో అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల పంటలు నష్టపోతే ఈ వివరాల ఆధారంగానే రైతులకు నష్టపరిహారం అందించనున్నట్లు తెలిపారు. అనంతరం అధికారులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, కో ఆపరేట్ శాఖ అధికారి కృష్ణ నాయక్, హౌసింగ పిడి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోలకత్తా సంఘటనను నిరసిస్తూ.. పివికెకె డిప్లొమా కళాశాలలో నిరసన కార్యక్రమం



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తాలోని ఆర్‌జి కార్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పిజి రెండవ సంవత్సరం చదువుతున్న ట్రైనీ వైద్యుఆలిపై జరిగిన అత్యాచారం పట్ల పివికెకె డిప్లమో కళాశాలలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఈ పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు బాధజతురాలికి మద్దతు పలికారు. దోషులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్యానర్లు, క్యాండిల్స్‌తో సంతాపం ఘటించారు. పివికెకె డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్, డా.వైభవ్ మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు సమాజంలో ఉన్న భద్రతాలోపాలను వెలుగులోనికి తీసుకువస్తున్నాయి. మహిళలపై దాడులు తక్షణమే ఆగాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పివికెకె డిప్లొమా కళాశాల మహిళల భద్రత, హక్కుల పరిరక్షణపై తమ బలమైన నిబద్ధతను వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, డిప్లమో కళాశాల బోధనా-బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాఎస్పీని కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 27 ప్రభాతవార్త

ఇటీవల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి. జగదీష్‌ను మంగళవారం శింగ నమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.




జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# ఎపిటిఎఫ్ ఉద్యమ నేత కామ్రేడ్ సింగరాజు రామకృష్ణయ్య వర్ధంతికి ఘన నివాళి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ ఉద్యమ రథసారధి సింగరాజు రామకృష్ణయ్య వర్ధంతి కార్యక్రమం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లాప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ. సింగరాజు రామకృష్ణయ్య ఉపాధ్యాయ విద్యా రంగానికి మూడు తరాలుగా అందించిన సేవ గురించి కొనియాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ఎపిటిఎఫ్ స్థాపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సతీష్‌కుమార్, ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దా ర్‌వల్ల, ఆడిట్ కమిటీ కన్వీనర్ కోటిగారి వన్నప్ప, రాష్ట్ర కౌన్సిలర్లు వెంకట రమణ, లక్ష్మినారాయణ, నాయకులు జయ సూర్యనారాయణ, అడవి రాజు, నరసింహా, హిమగిరి ప్రసాద్ ఎస్ఎల్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న ఎపిటిఎఫ్ నేతలు

# తూతూ మంత్రంగా సమావేశం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

నగరంలో ఉపాధ్యాయ భవన్‌లో మంగళవారం సాయంత్రం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు సంబంధించి ఉపాధ్యాయ సంఘాలతో జిల్లా విద్యాశాఖ నిర్వహించిన సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహజంచారని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఏ కేటగిరి నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అన్న వివరాలు లేకుండా సమావేశం నిర్వహించడం బాగోలేదని డీఈఓను ప్రశ్నించారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల సంఖ్యను పెంచానలి కోరగా, విద్యాశాఖ కమిషనర్ 65 మందికి మాత్రమే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను కమిటీలతో పరిశీలించి ఇస్తానని డిఇఓ చెప్పడంతో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసి గోవిందనాయక్, డివైఈఓలు శ్రీనివాసరావు, శ్రీదేవి, డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

